


3లో

## కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు




ఆదివారం 7 డిసెంబర్ 2025 | పేజీలు : 10



## దేశానికి ఆదర్శం కాంగ్రెస్ పథకాలు

### ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు,

### మహిళలకు ఉచిత బస్సు

ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

# పదవ తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం





## ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే చర్యలు



## గెలుపు బాటలో చౌహాన్ రాణి రాజు

**లారంగ్ మండల గిరిజన సంఘ నాయకునిగా సేవలందించిన రాజు,,,, గత కొన్ని సంవత్సరాలుగా కిషన్ తండా ప్రజా కార్యక్రమాల పై పోరాటం,,,**

**రామయంపేట ప్రజా ప్రజా జ్యోతి డిసెంబర్ 6** మండలంలోని 16 గ్రామపంచాయతీలో కాట్రాల దంత పల్లి పర్వతాపూర్ గ్రామ పంచాయతీల సరసన ఎన్నికలు జరుగుతున్న తండాలలో కిషన్ తండా రాజకీయంగా చైతన్యవంతంగా ఉండడంతో ఈ పోటీ రస వంతంగా కొన్నిసార్లు పరిస్థితి ఉంది. ఇక్కడ ముఖ్యంగా కాంగ్రెస్ బి ఆర్ ఎస్ అభ్యర్థుల మధ్య పోటీ బలంగా కొన్ని సాగే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న చౌహాన్ రాణి రాజు గట్టి పోటీని ఇస్తున్నారు చౌహాన్ రాజు గతం నుండి కాంగ్రెస్ పార్టీ సేవ చేయడమే కాకుండా అధికారం టిఆర్ఎస్కు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది ప్రజా సమస్యలను పైకి తెచ్చి వాటిని పరిష్కరించడానికి చాలా కృషి చేసేవాడని ప్రజలు అంటున్నారు. లారాంగ్ గిరిజన పోరాట మండల అధ్యక్షుడి గా లంబాడీల కోసం పోరాటం చేసి హక్కులను రాష్ట్రస్థాయి లో తీసుక పోవడం జరిగిందని ఆయన తెలిపారు టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న చందిని రామ నాయక్ గట్టి పోటీని ఇచ్చే అవకాశం ఉండడంతో కిషన్ తండా సర్పంచ్ ఎన్నిక భావోద్వేకాల రసవంతంగా కొనసాగే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారుపరిశీలకులు అంటున్నారు.

## 9మందిపై బైండోవర్ చర్యలు

### స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ, మండలంలోని గూడెం గడ్డ గ్రామంలో శుక్రవారం రాత్రి గొడవలు, అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించిన 9మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, శనివారం తాహాసిల్దార్ ఎదుట బైండోవర్ చేశామని ఎస్సై రంజిత్ రెడ్డి వివరాలు వెల్లడించారు. బైండోవర్ అయిన వారు మన్నె నవీన్, ఆకుల నరసింహులు, ఆవంచ ఆంజనేయులు, ఆవంచ సహదేవ్, మన్నె చంద్రయ్య, ఆవంచ విక్రం, ఆవంచ నరేష్, పండుగ రవి, ఆవంచ శేఖర్ లను తాహాసిల్దార్ ముందు హాజరుపరిచారు. ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించండి...

**సర్పంచ్ గా గెలిపించండి గ్రామ ప్రజలకు సేవ చేసుకుంటా రాము**



**మనోహరాబాద్, డిసెంబర్ 06 ( ప్రజా జ్యోతి )** మానవసేవే మాధవసేవ కొండాపూర్ ఎన్నో సేవలందించా నన్ను కొండా పూర్ గా గెలిపిస్తే ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటా ఎల్లవేళల నిరుపేదలకు అండగా ఉంటానని శనివారం, నువ్వు కల రాము యాదవ్ అన్నారు గ్రామంలో ఉన్న సమస్యలు నా సమస్యలుగా భావించి కొండాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజల ఆశీర్వాదం ఉండాలని అయినా ప్రజలను కోరారు. ఓటు వేసి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానని నూకల రాము యాదవ్ తెలిపారు.

# దేశానికి ఆదర్శం కాంగ్రెస్ పథకాలు

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మహిళలకు ఉచిత బస్సు ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



**నారాయణఖేడ్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)** దేశానికె ఆదర్శంగ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అందుతున్నాయని, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు అందుతున్నాయని నారాయణాఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి తెలిపారు. గ్రామాలలో

పట్టణ ప్రాంతాలలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ప్రకటించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తూనే ఉంటామని తెలిపారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశాలకు సిద్ధంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగుతుందని తెలిపారు.

నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామంలో శనివారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తులూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రావణి భర్త సాయిలు కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నరు.

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాల కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి అర్హులైన పేదవాడికి ప్రతి ప్రతి ఒక్క పథకం అందే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

ప్రతి గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల కరెంటు ఉచితంగా అందివ్వడం,500 లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు నాణ్యమైన చీరలు పంపిణీ కార్యక్రమంలో లాంటి అనేక పథకాలను కాంగ్రెస్ పార్టీ అందిస్తుంది

గత పది సంవత్సరాల కాలం నుండి ఏ ఒక్కరికి కూడా ఒక్క నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు అందివ్వడం జరిగిందని రేషన్ కార్డులు మాత్రమే కాకుండా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి, మధుసూదన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నారా గౌడ్,ఉత్తులూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఉత్తులూరు కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే చర్యలు

**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 06:** పాపన్నపేట మండల కేంద్రం లోని జడ్పీ హైస్కూల్లో శనివారం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..జిల్లాలో మొదటి పేజ్ ఎలక్షన్ల కోసం నామినేషన్ పూర్తయ్యాయని, ఆయా గ్రామాల్లో క్యాంపియన్ నడుస్తుందన్నారు. మొదటి పేజ్ ఎన్నికల కోసం డిసెంబర్ 11 పోలింగ్ ఉన్నందున డిసెంబర్ 10 రోజున ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్కు చేరుకోవాలని ఆదేశించా రు. మొదటి ఫేజ్ లో ఆరు మండలాలో సర్పంచి వార్డు సభ్యులకు జరిగే ఎన్నికలను అత్యంత పారదర్శకంగా జరగాలని తెలిపారు. మొదటి పేజ్ లో 14 గ్రామపంచాయతీల సర్పంచి, వార్డు సభ్యుల ,ఉపసర్పంచ్ ఎన్నిక పూర్తయిన కూడా ఆయా గ్రామాల్లో ఎన్నికల నియమావళి కొనసాగుతుం దన్నారు.ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటా మన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని ఫిర్యాదులు అందితే ఫ్లైయింగ్ స్కాడ్ టీములు దర్యాప్తు చేసి ఎన్నికల నియమాల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికలు జరుగుతున్న గ్రామాల్లో ఎన్నికల నియమాలు పాటించి నిబంధన మేరకే ప్రచారం చేయాలన్నారు. గ్రామాల్లో 100% ఓటింగ్ సాధించాలన్నారు. 100% ఓటింగ్ జరిగిన గ్రామపంచాయతీలను ఘనంగా సన్మానించి ,ప్రత్యేక బహుమతులు అందిస్తామని తెలియజేశారు. ఓటింగ్ లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. డబ్బు ,మద్యం లాంటి ప్రలోభాలకు గురికాకుండా గ్రామ ,వార్డు అభివృద్ధికి ఎవరైతే తోడ్పడేవారు ఉంటారో వారిని నిజమైన సర్పంచ్ గా ,వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# పదవ తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి )06 డిసెంబర్** : జిల్లాలో పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. పాపన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి విద్యా సామర్థ్యాలను పరీక్షించిన అనతరం పలు సూచనలు సలహాలు అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు ప్రతిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామం అభివృద్ధి నా లక్ష్యం



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** పెద్ద శంకరంపేట గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి అసూరి చంద్ర మురళి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని పలు కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఎన్నికల్లో శంకరంపేట ప్రధాన సమస్య అయిన టువంటి మురికి కాలువల నిర్మాణం, నాణ్యమైన సిసి రోడ్ల నిర్మాణంతోపాటు వీధి దీపాల నిర్వహణ గ్రామ పరిశుభ్రతకు తమ ప్రధాన అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.. గ్రామ అభివృద్ధి పట్ల తన దృఢనిబద్ధతను తెలియజేస్తూ "ప్రజల డబ్బు ప్రజల అవసరాలకే వినియోగం కావాలి, గ్రామపంచాయతీ నిధులు గ్రామం కొరకే ఖర్చు కావాలి అనే నినాదంతో అవినీతి రహిత పాలన అందించేందుకు దృఢ సంకల్పంతో ఎంపీ సురేష్ సెట్ కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి ల మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ తరపున బరిలో ఉన్న వార్డు మెంబర్లతో పాటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని పెద్ద శంకరంపేట ప్రజలపై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు..

# ఓటు వేసే బాధ్యత మీది
## గ్రామ అభివృద్ధి నాది స్వరూప రవీందర్



**నారాయణఖేడ్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని హనుమాన్ మందిర్ తాండకు చెందిన స్వరూప రవీందర్ శుక్రవారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందించారు. ఈ సందర్భంగా శనివారం సర్పంచ్ అభ్యర్థి స్వరూప రవీందర్ మాట్లాడుతూ.... హనుమాన్ మందిర్ తండావాసులు ఓటు వేసే బాధ్యత మీది అని గ్రామ అభివృద్ధి నాది అని తెలిపారు. ఎల్లవేళలా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో నాకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి స్వరూప రవీందర్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ ఆశీస్సులతో బరిలోకి దిగుతున్నానన్నారు. వారి సహకారంతో గ్రామానికి నిధులు తీసుకోవచ్చి అభివృద్ధి చేస్తానని తాండవాసులు ఆలోచించి ఓటు వేసి గెలిపించాలాన్నారు. ప్రచారంలో భాగంగా హామీ ఇస్తున్నారు.

# కొండాపూర్ అభివృద్ధికి కృషి చేస్తా
## సర్పంచ్ అభ్యర్థి సాయిరాం



**మనోహరాబాద్, డిసెంబర్ 06 ( ప్రజా జ్యోతి)** మండలంలోని కొండాపూర్ అభివృద్ధికి కృషి చేస్తా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటానని శనివారం సర్పంచ్ అభ్యర్థి సాయిరాం అన్నారు నన్ను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నీళ్ల డ్రైనేజీ గ్రామ ప్రజలు ఎవరైనా ఆపదలో ఉన్న ఆదుకుంటానని సాయిరాం అన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు
## గులాబీ కండువాలతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )**శనివారం నాడు ఝరసంఘం మండలం గినియార్ పల్లి గ్రామా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజి సర్పంచ్ మాణిక్యం తో పాటుగా సుకుమార్, శ్రీనివాస్, సురేష్, రవి,అనిల్, రాజు, సునీల్, రూబీ, శ్రీకాంత్, రమేష్, డేవిడ్, కరుణాకర్, ప్రభు, కృష్ణ, (20 మంది)ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.
వారికి గులాబీ కండువాలతో బిఆర్ఎస్ పార్టీ ఆహ్వానించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెను ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులందరూ సమిష్టిగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, యువ నాయకులు మిథున్ రాజ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సింలు, జాకీర్, విమల్ ,వినోద్, ఆశీర్, రాములు, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావలి అమలు చేయాలి
## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 06 :** జిల్లా అధికారులు ఎన్నికల సంఘం నియమావళిని తప్పనిసరిగా అమలు చేయాలి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఎన్నికల సంఘం నియమాలను తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.
శనివారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుండి ఆర్వోలు ఆర్డీవోలు ఎంపీడీవోలతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.
సెల్ కాన్ఫరెన్స్లో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు ఫేజ్ 2 ఎన్నికల విత్ డ్రా ఉండడం వల్ల ఎన్నికల నియమాలని అనుసరించి సింబల్ అలాట్మెంట్ చేయాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థి యొక్క పేరు ఆల్ఫాబెట్స్ ఆర్డర్ ప్రకారం గుర్తులను కేటాయించాలన్నారు.
పేజ్ 3 ఎన్నికల స్క్రూటిని ఎన్నికల సంఘం నియమాల ప్రకారం చేపట్టాలని అధికారులకు పిలుపునిచ్చారు.
సెల్ కాన్ఫరెన్స్లో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తోపాటు ఎన్నికల అధికారులందరూ పాల్గొన్నారు.

# బ్యాంకు, చిట్ ఫండ్ అధికారులతో సమావేశమైన న్యాయమూర్తులు




**జహీరాబాద్, డిసెంబర్ 06(ప్రజా జ్యోతి న్యూస్ )** డిసెంబర్ 21 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను పునస్కరించుకొని స్థానిక కోర్టు ఆవరణలో బ్యాంకు, చిట్ ఫండ్ అధికారులతో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సి సమావేశ మయ్యారు. న్యాయమూర్తి మాట్లాడుతూ వన్ టైమ్ సెటిల్మెంట్ పద్ధతిలో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. బ్యాంకు అధికారులు ఖాతాదారులకు లోక్ ఆదాలత్ పై తెలియజేయాలని తెలిపారు. లోక్ ఆదాలత్ ద్వారా కేసును రాజీ చేయడం ద్వారా సమయాన్ని, డబ్బును ఆదా చేసినవారమవుతామని అన్నారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. లోక్ ఆదాలత్ పై ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న స్థానిక బ్యాంకు అధికారులకు గాని, న్యాయవాదులను గాని, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను గాని సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెన్న, గురు రాజ్ కుల్కర్ణి, సంతోష్ సాగర్, బ్యాంకు ప్రతినిధులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పారా లీగల్ వాలంటీర్ పాల్గొన్నారు.



# ఏకగ్రీవలతోనే గ్రామాలు అభివృద్ధి బానోత్ కవిత

**నారాయణఖేడ్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా మనూరు మండలం లోని తిమ్మాపూర్లో వార్డు సభ్యుడి ఏకగ్రీవం చెయ్యాడం పట్ల బానోత్ కవిత వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మనూర్ మండలంలో స్థానిక ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. తిమ్మాపూర్ గ్రామ పంచాయతీలో 1వ వార్డు సభ్యురాలిగా ఏకగ్రీవం నమోదు కావడం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బానోత్ కవిత పోటీ చేసిన ఈ వార్డులో వేరే నామినేషన్ దాఖలు కాకపోవడంతో ఏకగ్రీవం ఖరారైందని, ఏకగ్రీవానికి సహకరించిన వార్డు సభ్యులకు కవిత ధన్యవాదాలు తెలిపారు. ఏకగ్రీవం ద్వారా గ్రామాన్ని త్వరగా అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.

# రామాయంపేటలో ముగిసిన విత్ డ్రా పర్వం..

## 16 గ్రామపంచాయతీలో 70 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో..

## 111 వార్డులకు 275 మంది అభ్యర్థులు బరిలో...

**రామాయంపేట ప్రజా జ్యోతి డిసెంబర్ 6** తెలంగాణ స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ మరియు వార్డు సభ్యుల నామినేషన్లు రామాయంపేట మండలంలో నవంబర్ 30 నామినేషన్లు ప్రారంభం కాగా డిసెంబర్ 6న విత్డ్రా కొనసాగింది మొత్తం 16 గ్రామ పంచాయతీల గాను 70 మంది సర్పంచ్ అభ్యర్థులు ఆయా గ్రామ పంచాయతీలో పోటీలు ఎలక్షన్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు 27 వార్డుల్లో వార్డు సభ్యులు ఏకగ్రీవం అయ్యారు 111 వార్డుల్లో గాను 275 వార్డ్ అభ్యర్థులు డిసెంబర్ 14ఎన్నికల అధికారి ఒక ప్రకటనలు తెలిపారు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి ఒక ప్రకటనలు తెలిపారు

# కల్హేర్ మండల కేంద్రంలో బెల్ట్ షాప్ పై దాడి అక్రమ మద్యం పట్టివేత.

## విలువ 5 వేల. రూపాయలు... ఎస్. ఐ. రవి గౌడ్.

**కల్హే ర్. 6.డిసెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లో అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిల్లను పట్టుకొని నిందితుడు సిర్గాపురం హన్మా గౌడ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ తెలిపారు.. వివిధ రకాల కంపెనీలకు చెందిన27 మద్యం క్వార్టర్ బాటిల్లు స్వాధీనం చేసుకున్నాము. ఈ మద్యం విలువ సుమారుగా రూ.5 వేయిల వరకు ఉంటుంది పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైన అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాం .

# స్థానిక మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

## సీనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి

**జహీరాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్)** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాల పై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, పెద్దలను గౌరవించాలని, చక్కగా చదువుకోవాలని, చదువుతో పాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియ జేశారు. విద్యార్థినులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహనాల చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, బాల్య వివాహ



నిర్మూలన చట్టం, ఉచిత న్యాయ సేవా సహాయంపై విద్యార్థులకు తెలియ జేసారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్కూల్ ప్రిన్సిపాల్ కు నేరుగా గాని,1098 కి ఫోన్ ద్వారా గాని తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలను కున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది రుద్రయ్య స్వామి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వెంకటయ్య మరియు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గ్రామాభివృద్ధి చేయాలి

## ఆవుల రాజిరెడ్డి ని కలిసిన వజ్జల లతాశ్రీ చంద్ర శేఖర్ రెడ్డి

**కొల్చారం డిసెంబర్ 6, (ప్రజాజ్యోతి)** నమ్మకంతో సర్పంచ్ గా ఏకగ్రీవం చేసిన ప్రజలకు సేవచేయాలనీ నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సూచించారు. శనివారం కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన లతా శ్రీ వజ్జల శేఖర్ రెడ్డి ఆవుల రాజిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి - ప్రజల సంక్షేమం దిశగా కృషి చేయాలని, ప్రజా సేవను ప్రధాన ధ్యేయంగా కొనసాగించాలని విజేతలకు సూచించారు.గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని పారదర్శక పాలన అందించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తు కార్యాచరణలో పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని ఆవుల రాజిరెడ్డి తెలిపారు.అయన వెంట మాజీ ఎంపీటీసీ రూప్ల, సంఘమేశ్వర్ తదితరులు ఉన్నారు.





# సోషల్ మీడియా పోస్టులపై ముఖ్య హెచ్చరిక - ఎన్నికల ప్రవర్తన నియమాలు

## ఎస్. ఐ. రవి గౌడ్. కల్హే ర్.

**కల్హే ర్. 6. డిసెంబర్ ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని చట్టాన్ని ఉల్లంఘన పై ప్రత్యేకంగా పోలీస్ శాఖ ద్వారా హెచ్చరికలు సర్పంచ్ ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు రెండు వర్గాలు/కులాలు/మతాల మధ్య గొడవలకు దారి తీసే పోస్టులు తప్పుడు వార్తలు, అపవాదులు అభ్యర్థులపై అసత్య ప్రచారం పెట్టడం భారతీయ న్యాయ సాహిత్యం (బన్స్) ప్రకారం కఠిన నేరం. ఇలాంటి పోస్టులు పెట్టిన వారికి క్రింది సెక్షన్ల కింద కేసులు నమోదు అవుతాయి: బి ఎన్. ఎస్.



సెక్షన్.196 - రెండు వర్గాల మధ్య విద్వేషం రేపడం (3-5 సంవత్సరాల జైలు శిక్ష బి. ఎన్. ఎస్. సెక్షన్ 353(2) శాంతి భద్రతకు భంగం కలిగించే వదంతులు/పోస్టులు (3 సంవత్సరాల జైలు శిక్ష) ఐటీ యాక్ట్ సెక్షన్ 67 - సోషల్ మీడియాలో అసభ్య/అపవాద కంటెంట్ (జైలు మరియు జరిమానా)

ఆర్.పి. యాక్ట్.ఎన్నికల ప్రవర్తన నియమాల ఉల్లంఘన (క్రిమినల్ కేసు)

విద్వేష పోస్టులు పెట్టిన వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

ప్రజలు ఎవరూ ఇటువంటి పోస్టులు పెట్టవద్దని, వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి.

ఏవైనా సమస్యలు గమనిస్తే వెంటనే డైల్ - 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి





## మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరెళ్ళ . మల్లికార్జున గౌడ్.

**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 06 :** అంబేద్కర్ స్ఫూర్తిని నేటి తరం యువత, విద్యార్థులు కొనసాగించాలని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరెళ్ళ . మల్లికార్జున గౌడ్ సూచించారు. భారత రాజ్యాంగ సృష్టికర్త, రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ. మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికే కాదు ప్రపంచానికి ఆదర్శమైన వ్యక్తి, దిక్సూచి మార్గదర్శి పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఒక మహోన్నత నేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడనీ అని గుర్తు చేశారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి ఆయన ఉన్నత ఆశయాల నెరవేర్పు కై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు. అంటరానిత నం, అసమానతలు, వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వంజరి.జయరాజ్ ఆర్కే శ్రీనివాస్,మాయ మల్లేశం, నాయకులు ఏనుగుల. రాజు, మోచి. కిషన్, కందేల. సాయిలు తదితరులు ఉన్నారు.

**ప్రపంచానికి వెలుగునిచ్చిన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పి చంద్ర శేఖర్ రెడ్డి శ్రీనివాస్**

**నారాయణఖేడ్ డిసెంబర్ 6( ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం పక్కల ఘనంగా అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్, డీసీసీ ప్రధానకార్యదర్శి పట్లోళ్ళ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రపంచానికి వెలుగునిచ్చిన సూర్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు.

అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజికవర్గం కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**పెద్ద శంకరంపేటలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అంబేద్కర్ జీవితం, ఆయన సామాజిక పోరాటాలు, రాజ్యాంగ నిర్మాణంలో చేసిన కృషి గురించి వివరిస్తూ మట్లాడరు , .ఈ సందర్భంగా అంబేద్కర్ జీవితం, ఆయన సామాజిక సేవలు, సమానత్వం, న్యాయం కోసం చేసిన పోరాటాలను స్మరించారు , ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య ,మాజీ సర్పంచ్ అనంతరావు 'శ్రీశైలం, పల్లెబోయిన పున్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు నాందేడ్ శంకరయ్య సంగమేష్ వార్డు మెంబర్ నాందేడ్ కిష్టయ్య ,కిషన్ ,డాక్టర్ సాయిలు, మహేష్, సాయిలు ,రమేష్, సన్నీ చంద్రయ్య బీతయ్య తదితరులు పాల్గొన్నారు



